


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 01 మార్చి 2025







# జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకల సభాస్థలి పరిశీలన

*** సభ ఏర్పాట్లపై పార్టీ పీఏసీ ఛైర్మన్, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ దిశానిర్దేశం**





శతఘ్ని న్యూస్: పిఠాపురం వేదికగా మార్చి 14వ తేదీన జరగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ వేడుకల సభా స్థలిని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారు శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ప్రధాన వేదిక నిర్మాణం, గ్యాలరీల ఏర్పాటుకి సంబంధించి పార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగానికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా మహిళలు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సభాస్థలి ప్రాంతానికి నేరుగా చేరుకునేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చే లక్షలాది మంది పార్టీ శ్రేణులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. సభ కారణంగా ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేపట్టాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం అనంతరం పార్టీ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి, పిఠాపురం నియోజకవర్గ సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాస్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ , నాయకులు వై.శ్రీనివాస్, బోడపాటి శివదత్, తలాటం సత్య, మండలి రాజేష్, తోట సత్యనారాయణ, శ్రీమతి చల్లా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 01 మార్చి 2025

ADITYA HOSPITALS
ఆదిత్య హాస్పిటల్స్
మల్టీ స్పెషాలిటీ క్లినిక్
Dr. SATHEESH KUMAR ADDANKI MBBS, MD, DNB, FCD PHYSICIAN & DIABETOLOGIST
Dr. VENEELA PASUPULETI MBBS, DGO, DNB GYNAECOLOGIST & OBSTETRICIAN
Our Services
- Specialized Diabetic Care
- Diabetic Foot /wound Care
- Pregnancy / Infertility
- Women Health Problems
- Covid Care / Home Quarantine Package
- Health Checkup / Cancer Screening
- Elderly Care / BP / Thyroid Disorders
- Asthma, Heart, Kidney & Liver Diseases
LAB / ECG / 2D ECHO / Pharmacy Services
Home Blood Sample Collection 720 720 0605
Covid Home Quarantine Care
Online Video Consultation
For Appointments / Emergency
+91 720 720 0604 / 05
TIMINGS:
Mon to Sat : 9am-2pm & 5pm-9pm
Sun: 10am-12pm (Appointments Only)
MIG - 281, Mahaveer Towers, Near Preeti Urology Hospital, Road No.4, KPHB, Hyderabad - 500 072



## రాష్ట్ర ఆర్థిక స్థితిని పట్టాలెక్కించే బడ్జెట్

**సంక్షేమం, సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా కేటాయింపులు**
**కూటమి హామీలు అమలుకి మార్గ నిర్దేశం చేసేలా బడ్జెట్**
**ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2025–26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉంది. అందుకు అనుగుణంగా కేటాయింపులు ఉన్నాయి. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టింది. ఈ బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా, అభివృద్ధికి బాటలు వేసేదిగా ఉంది. ప్రాధాన్యతల వారీగా అన్ని శాఖలకు కేటాయింపులు పెరగడంతో పాటు, మూలధన వ్యయాన్ని రూ.40,636 కోట్లకు పెంచడం ద్వారా మౌలిక వసతులు రాష్ట్రంలో పెరుగుతాయి. తద్వారా రాబోయే రోజుల్లో రాష్ట్ర రాబడి పెంపుదలకు బాటలు వేసినట్లు అయింది. రూ.3,22,359 కోట్లతో ప్రణాళికాబద్ధంగా రూపొందిన బడ్జెట్ ఇది. సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ లో కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వ విధానాన్ని తెలియజేస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుకు బడ్జెట్లో తగిన కేటాయింపులు జరపడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. ఇప్పటికే అందిస్తున్న పింఛన్ల పెంపుదల, దీపం 2 పథకాలకు నిధుల కేటాయింపుతోపాటు మిగిలిన సూపర్ సిక్స్ పథకాల హామీలను తప్పకుండా నెరవేరుస్తామని బడ్జెట్ కేటాయింపుల ద్వారా నిరూపించుకున్నాం. 'తల్లికి వందనం' పథకాన్ని ఈ ఏడాది మే నుంచి అమలు చేసేందుకు రూ.9,407 కోట్లను కేటాయించారం అన్నదాతలకు భరోసానిచ్చేలా ఏడాదికి రూ.20 వేలు ప్రతి రైతుకు సాయం అందేలా 'అన్నదాత సుఖీభవ' పథకానికి ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. సాగు నీటి రంగానికి రూ.18,019 కోట్లు కేటాయింపులు శుభపరిణామం. పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు అన్న మహాత్ముడి వాక్కు అనుసారం గ్రామీణాభివృద్ధికి రూ.18,890 కోట్ల భారీ కేటాయింపులు ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకుంటాయి. నిధుల లేమి అనేదే లేకుండా గ్రామాల్లో అభివృద్ధి ఊపందుకోవడానికి ఈ బడ్జెట్ బాటలు వేస్తుంది. గ్రామాలకు కావల్సిన వసతులు, సౌకర్యాల కల్పనకు ఈ కేటాయింపులు దోహదం చేస్తాయి. జల్ జీవన్ మిషన్ పథకానికి బడ్జెట్ లో ప్రాధాన్యం దక్కడం సంతోషంగా ఉంది. గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కు రాష్ట్ర వాటా కూడా ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టింది. వచ్చిన నిధులను ప్రణాళిక లేకుండా ఇష్టానుసారం వ్యయం చేశారు. జల్ జీవన్ మిషన్ ను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2028 వరకు గడువు పొడిగించడం మన రాష్ట్రానికి ప్రయోజనకరమైన విషయం. వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని వ్యవసాయ బడ్జెట్ కేటాయింపులు చెబుతున్నాయి. ఆక్వా రైతులకి విద్యుత్ యూనిట్ ధరను రూ.1.50పై. చేయడం హర్షణీయం. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పురోభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయింపుల్లో కేంద్ర ప్రభుత్వం ఇతోధిక సహకారం అందిస్తోంది. జల్ జీవన్ మిషన్ పథకం పొడిగింపు ద్వారా మన రాష్ట్రానికి ఎంతో మేలు చేకూరుతుంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇస్తూ మౌలిక వసతుల కల్పనకు తోడ్పాటు ఇస్తున్నారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, శాఖలకు తగిన కేటాయింపులు, సంక్షేమ ఫలాలపై తగిన దూరదృష్టితో ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపొందించిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి, రైతాంగానికి మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి, ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ శాఖల అధికారులకు ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నానని ఆంధ్రరాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు.

## సమగ్రాభివృద్ధి... ప్రజా సంక్షేమానికి భరోసా కల్పించే బడ్జెట్




* మూలధన వ్యయం పెంపుతో భవితకు బాటలు
* వసతుల కల్పన, పెట్టుబడుల ఆకర్షణకు అద్భుత అవకాశం
* సూపర్ సిక్స్ పథకాల అమలు దిశగా కేటాయింపులు
* పంచాయతీరాజ్ శాఖకు భారీ కేటాయింపులతో పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతుంది
* రాష్ట్ర ప్రజల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ ని స్వాగతిస్తున్నాం
* అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మీడియాతో పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పూర్తి స్థాయి భరోసానిస్తూ రూపొందించిన కూటమి ప్రభుత్వ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల మన్ననలు అందుకుంటుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. ఓ వైపు రాష్ట్ర భవిష్యత్తుకు అవసరం అయిన మౌలిక వసతుల అభివృద్ధిని పెంచేందుకు మూలధన వ్యయాన్ని భారీగా పెంచి భవిష్యత్తుకు బాటలు వేస్తే, మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు తగిన కేటాయింపులు బడ్జెట్ లో చేశారని పేర్కొన్నారు. శాసన సభలో శుక్రవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు 2025- 2026 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. అనంతరం బడ్జెట్ పై మనోహర్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, శాసన సభ విప్ లు బొమ్మిడి నాయకర్, అరవ శ్రీధర్, బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్యేలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "మూలధన వ్యయం భారీగా పెంచడం వల్ల మౌలిక సదుపాయాలు మెరుగుపర్చి, పెట్టుబడుల ఆకర్షణకు అవకాశం కలుగుతుంది. గత ప్రభుత్వ పాలనలో పెట్టుబడుల సాధనకు నిధుల కేటాయింపుపై వైసీపీ ప్రభుత్వం దృష్టి పెట్టలేదు. కూటమి ప్రభుత్వం 2025 – 2026 ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ. 47 వేల కోట్లను మూల ధన వ్యయం కింద ప్రతిపాదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం. రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరగాలి. దానికి ఈ రూ. 47 వేల కోట్ల మూలధనం ఉపయోగపడుతుంది. ఎన్నికలకి ముందు కూటమి పక్షాలైన జనసేన, టీడీపీ, బీజేపీ కలసి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుకు బడ్జెట్ లో చేసిన కేటాయింపులు అభినందనీయం. పేద కుటుంబాలను ఆదుకోవడానికి రూపొందించిన పింఛన్ల పథకానికి పూర్తి స్థాయిలో కేటాయింపులు జరిగాయి. ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించే దీపం 2 పథకం అమలుకు రూ. 2,601 కోట్లు కేటాయించడం జరిగింది. గత దీపావళికి ప్రారంభించిన ఈ పథకం ద్వారా ఇప్పటికే 94 లక్షల మంది లబ్దిదారులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించాం. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఉపశమనం కలిగించేందుకు కేంద్రం నుంచి వచ్చే సాయంతో కలిపి ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ మేరకు రూ. 20 వేల చొప్పున రైతు సోదరులకు అందించేందుకు కేటాయించడం అభినందనీయం. మే మాసంలో తల్లికి వందనం పథకం కింద చదువుకునే బిడ్డలకు రూ. 15 వేల చొప్పున అందించేందుకు వీలుగా ఈ పథకానికి రూ. 9,407 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం.

* పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెట్టే విధంగా పంచాయతీరాజ్ శాఖకు కేటాయింపులు

పరిపాలన చేతకాక, వచ్చిన అవకాశాలు వినియోగించుకోక గత ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖను ఏ విధంగా నిర్వీర్యం చేసిందో చూశాం. నిధుల వినియోగంలో జరిగిన అవకతవకలు అంతా చూశారు. జల్ జీవన్ మిషన్ కోసం గతంలో కేంద్రం నుంచి వచ్చిన రూ.13,499 కోట్లు అప్పటి ప్రభుత్వం సక్రమంగా వినియోగించలేకపోయింది. పవన్ కళ్యాణ్ గారి ఆధ్వర్యంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖకు ఈ బడ్జెట్ లో రూ.18 వేల కోట్లు కేటాయించినందుకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాం. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు స్వీకరించిన తర్వాత గ్రామాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా రోడ్ నెట్వర్క్ పెంచే ప్రయత్నం మొదలు పెట్టారు. ఈ ప్రక్రియలో భాగంగా 4,300 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రాగా, ఇప్పటికే 3 వేల కిలోమీటర్ల మేర యుద్ధప్రాతిపదికన నిర్మాణం పూర్తి చేశారు. మరో 1300 కిలోమీటర్లు మార్చి నెలాఖరులోపు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు ముందుకు తీసుకువెళ్తున్నాం.

* ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చొరవతో జల జీవన్ మిషన్ గడువు పొడిగింపు

శాసన సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సూపర్ సిక్స్ పథకం ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు సరఫరా చేసే విధంగా కార్యక్రమం చేపట్టబోతున్నాం. పంచాయతీరాజ్ శాఖ ద్వారా 95.44 లక్షల కుటుంబాలకు తాగునీటి సరఫరా కోసం ప్రతిపాదనలు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ నిర్వహణలోని జల జీన్ మిషన్ అమలు గడువు గత ఏడాదే ముగియగా, గౌరవ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి గార్ల చలవతో ఈ పథకం మరో నాలుగేళ్లు కేంద్రం పొడిగించింది. దీనికి శ్రీ చంద్రబాబు నాయుడు గారికి, పవన్ కళ్యాణ్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలి. వ్యవసాయ శాఖ నుంచి అచ్చెన్నాయుడు గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ, ఉద్యానవన రంగాలకు రూ. 13,494 కోట్లు కేటాయించి అన్నదాతకు అన్ని విధాలా అండగా నిలిచే ప్రయత్నం చేశారు. పౌర సరఫరాల శాఖ ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా ఖరీఫ్ లో 33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచాం. ధాన్యం కొనుగోలు చేయడమే కాదు 5.5 లక్షల మంది రైతులకు రూ. 7,600 కోట్లకు పైగా మొత్తం 48 గంటల్లోనే చెల్లింపులు పూర్తి చేసి కూటమి ప్రభుత్వం వారి కళ్లలో ఆనందాన్ని నింపింది. రాబోయే రోజుల్లో రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటాం.

* విద్యుత్ సబ్సిడీ ప్రకటనతో ఆక్వా రంగానికి ఊతం

పవన్ కళ్యాణ్ గారు గతంలో పిఠాపురం నియోజకవర్గంలో చేబ్రోలు గ్రామాన్ని సందర్శించి పట్టు రైతుల ఆవేదనను తెలుసుకున్నారు. వారికి భరోసా ఇచ్చే విధంగా మంచి కార్యక్రమం తీసుకువస్తామని చెప్పారు. ఈ రోజు ఆ హామీని అమలు చేసే దిశగా ఉప ముఖ్యమంత్రి గారి ప్రతిపాదనలు ఆమోదిస్తూ లీఫ్ టూ క్లాత్ అనే కార్యక్రమాన్ని ఈ బడ్జెట్ లో ప్రతిపాదించడం అభినందనీయం. వైసీపీ ప్రభుత్వం ఆక్వా రంగాన్ని దెబ్బ కొట్టింది. ఒక మాఫియాలా ఏర్పడి రైతులను దెబ్బ తీసింది. ఆక్వా రంగానికి వాడే విద్యుత్ కు యూనిట్ కు రూ. 3.80 వసూలు చేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు యూనిట్ రూపాయిన్నర ప్రతిపాదించి ఆ రంగాన్ని ఆదుకునే విధంగా చర్యలు తీసుకున్నారు. రాబోయే రోజుల్లో ఒక మంచి ప్రభుత్వం ద్వారా మంచి పాలన అందిస్తాం. తెలుగు భాషాభివృద్ధికి కేటాయించిన నిధులను, పర్యాటక రంగాన్ని పరిశ్రమగా ప్రకటించడం పట్ల అభినందిస్తున్నాం. రాష్ట్ర ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్ ని జనసేన పార్టీ పక్షాన, శ్రీ పవన్ కళ్యాణ్ గారి తరపున స్వాగతిస్తున్నాం" అన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం




శనివారం, 01 మార్చి 2025

## ‘స్వర్ణాంధ్ర’ దిశగా బలమైన అడుగులు!

★ ఆశలు రేకెత్తిస్తున్న రాష్ట్ర బడ్జెట్
★ సంక్షేమానికి పెద్దపీట
★ అభివృద్ధి లక్ష్యంగా కేటాయింపులు
★ రూ.3.22 లక్షల కోట్ల పద్దు

శతఘ్ని న్యూస్: దొంగలు పడిన ఇంటిని తిరిగి బాగు చేసుకోవలసిందే...
ఎంత నష్టం కలిగిందో తరచి చూసుకోవలసిందే...
కలిగిన కష్టాన్నిఅధిగమించి ముందుకు సాగవలసిందే...
తేరుకుని ఆత్మవిశ్వాసంతో అడుగులు వేయవలసిందే...
అదే ప్రయత్నం కనిపించింది రాష్ట్ర బడ్జెట్ స్థూల స్వరూపాన్ని విశ్లేషించి చూసినప్పుడు.
వైకాపా ప్రభుత్వ అరాచక విధానాల వల్ల అన్ని వ్యవస్థలూ కుదేలైపోయి భ్రష్టు పట్టిన వేళ...
ఎక్కడికక్కడ అప్పులు, అనవసర ఆర్భాట ఖర్చుల పర్యవసానాలు వెక్కిరిస్తున్న వేళ...
ఆర్థిక మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ రాష్ట్ర శాసన సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్, ‘స్వర్ణాంధ్ర ప్రదేశ్’ దిశగా బలంగా పడుతున్న అడుగుల సవ్వడిని వినిపించింది!
అభివృద్ధి బాటలో ప్రారంభించిన పునఃప్రయాణ సన్నాహాల సంరంభాన్ని కళ్లకుకట్టి ఆశలు రేకెత్తించింది!
కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్, భవిష్యత్తును భేషుగ్గా తీర్చిదిద్దుకునే ప్రయత్నానికి అద్దం పట్టింది!
ఏపీ శాసన సభలో విత్త మంత్రి వివరించిన వివరాల ప్రకారం బడ్జెట్ స్థూల విలువ రూ. 3.22 లక్షల కోట్లు!
రెవెన్యూ వ్యయం రూ. 2,51,162 కోట్లు!
మూలధన వ్యయం అంచనా రూ. 40,635 కోట్లు!
రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు!
ద్రవ్య లోటు రూ. 79,926 కోట్లు!
అంకెలు చెప్పే అంచనాల వివరాల నుంచి బడ్జెట్ లక్ష్యాలేంటని విశ్లేషించి చూస్తే...
గత వైకాపా ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాల నేపథ్యంలో రాష్ట్రాన్ని గాడిన పెట్టే సంకల్పం ప్రస్ఫుటంగా ఆవిష్కారం అవుతోంది.
దేశానికే అన్నపూర్ణ అనే పేరును తెచ్చిపెట్టిన రాష్ట్రంలో వ్యవసాయానికి రూ. 48 వేల కోట్లు కేటాయించడం ద్వారా కూటమి ప్రభుత్వ ప్రాథమ్యాలలో రైతన్నల సంక్షేమమే మొదటిదనే సంకేతాన్ని ఆర్థిక మంత్రి అందజేశారు. ఇదే కాకుండా ‘అన్నదాత సుఖీభవ’ పథకం కోసం ప్రత్యేకంగా రూ. 6300 కోట్లు కేటాయించి కర్షకుల కళ్లలో ఆశల వెలుగులు నింపారు. రాష్ట్రానికే జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టు కోసం కేటాయించిన రూ. 6705 కోట్లు, భవిష్యత్తులో అంతకు పదిరెట్ల ఆదాయాన్ని అందించే అవకాశాలకు పునాదే.
”రాష్ట్ర రుణ సామర్థం సున్నాకు చేరుకుంది... అప్పు తీసుకునే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ మిగిలింది...’ అంటూ బడ్జెట్ సమావేశంలో ఉటంకించిన శ్రీ పయ్యావుల పలుకులు, వైకాపా అస్తవ్యస్త పాలన పర్యవసానాన్ని ఎత్తి చూపించిన కఠోర సత్యాలే.
అలాంటి పరిస్థితుల్లో రూపొందించిన బడ్జెట్, రాబోయే కాలంలో రూపుదిద్దుకోనున్న ఉజ్వల భవిష్యత్తుకు తొలి సంకేతాలను అందించి ఆశల ఊపిరులూదింది.
వైకాపా ఆధ్వర్యంలో మూడు రాజధానులంటూ ప్రచారం చేసి, అసలు రాజధానే లేకుండా చేసిన నిర్వాకాన్ని సరిదిద్దుతూ ఆర్థిక మంత్రి ‘అమరావతి అభివృద్ధి’కి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు స్పష్టం చేశారు.
”తెలంగాణాకు హైదారాబాద్, మహారాష్ట్రకు ముంబై ఎంత ముఖ్యమో, అందుకు దీటుగా ఏపీకి అమరావతి కూడా అంతే ముఖ్యం. ఆయా నగరాలకు దీటుగా మన రాజధానిని తీర్చిదిద్దుతాం” అంటూ ఘన సంకల్పాన్ని ఎలుగెత్తి చాటారు.
★ కేటాయింపుల్లో కీలక పద్దులు...
– వైకాపా హయాంలో కునారిల్లిపోయిన విద్యారంగం వికసించేలా పాఠశాల విద్యా శాఖకు




రూ. 31,805 కోట్లు!
– అణగారిన దశలో ఆశలుడి ఉన్న నైపుణ్యాల అభివృద్ధి శిక్షణ శాఖకు రూ. 1228 కోట్లు!
– ఉన్నత విద్యా రంగం ఊపిరి తీసుకునేలా రూ. 2506 కోట్లు!
– ఎస్సీల సంక్షేమానికి రూ. 20,281 కోట్లు!
– ఎస్టీల సంక్షేమానికి రూ. 8,159 కోట్లు!
– బీసీల సంక్షేమానికి రూ. 47,456 కోట్లు!
– అల్పసంఖ్యాక వర్గాల కోసం రూ. 5,434 కోట్లు!
– మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం రూ. 4,332 కోట్లు!
– వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమానికి రూ. 19,264 కోట్లు!
– పంచాయితీ రాజ్ శాఖకు రూ. 18,847 కోట్లు!
– పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ. 13,862 కోట్లు!
– గృహనిర్మాణ శాఖకు రూ. 6,318 కోట్లు!
– జలవనరుల శాఖకు రూ. 18,019 కోట్లు!
– పరిశ్రమలు, వాణిజ్య శాఖకు రూ. 3,156 కోట్లు!
– ఇంధన శాఖకు రూ. 13,600 కోట్లు!
– ఆర్ అండ్ బీకి రూ. 8785 కోట్లు!
– యువజన పర్యాటక సాంస్కృతిక శాఖకు రూ. 469 కోట్లు!
– జల్ జీవన్ మిషన్ కోసం రూ. 2800 కోట్లు!
– వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 13,487 కోట్లు!
– పౌర సరఫరాల శాఖకు రూ. 3,806 కోట్లు!
– తల్లికి వందనం కోసం రూ. 9407 కోట్లు!
– ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం రూ. 27,518 కోట్లు!
– దీపం పథకానికి రూ. 2,601 కోట్లు!
– మత్స్యకార భరోసాకి రూ. 450 కోట్లు!

## రాజమహేంద్రవరం రీజనల్ సైన్స్ సెంటర్ కి ‘స్వామి జ్ఞానానంద’ పేరు ప్రతిపాదన




★ కేంద్ర సాంస్కృతిక శాఖకు లేఖ రాసిన రాష్ట్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ

శతఘ్ని న్యూస్: కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం విభాగం, ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు ఉమ్మడిగా రాజమహేంద్రవరంలో నిర్మాణం పూర్తి చేసుకున్న రీజనల్ సైన్స్ సెంటర్ కు ‘స్వామి జ్ఞానానంద’ పేరును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రతిపాదించారు. ఈ మేరకు కేంద్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శికి రాష్ట్ర ప్రభుత్వ అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జి.అనంతరాము లేఖ రాశారు. రాజమహేంద్రవరంలో రూ.15.20 కోట్లతో ఈ సెంటరును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్మించాయి. క్యాపిటల్ ఫండ్ రూ.11.7 కోట్లలో 50 : 50 రేషియోలో, కార్పస్ ఫండ్ రూ.3.5 కోట్లలో 80 : 20 శాతం రేషియోలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను అందించి సైన్స్ సెంటరు నిర్మాణాన్ని పూర్తి చేశాయి. 2023–24 సంవత్సరాలలోనే నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ సెంటరును వివిధ కారణాల రీత్యా ఇప్పటివరకు ప్రారంభించలేదు. ఈ సెంటరుకు “స్వామి జ్ఞానానంద రీజనల్ సైన్స్ సెంటరు”గా రాష్ట్ర ప్రభుత్వం పేరును ప్రతిపాదించింది.

స్వామి జ్ఞానానంద న్యూక్లియర్ సైన్స్ బోధనలో తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఆంధ్రా యూనివర్సిటీలోని న్యూక్లియర్ సైన్సు విభాగానికి ప్రత్యేకతను తీసుకురావడంలో ఆయన విశేష ప్రతిభ దాగుంది. 1956 నుంచి 1965 వరకు యూనివర్సిటీలో న్యూక్లియర్ సైన్స్ బోధనలో తన ముద్ర వేశారు. ఎందరో విద్యార్థులకు జ్ఞానం పంచి గొప్ప శాస్త్రవేత్తలుగా, నిపుణులుగా తయారు చేయడంలో ఆయన తన పేరును సుస్థిరం చేసుకున్నారు. అప్పటి న్యూక్లియర్ సైన్స్ విద్యార్థులు నేటికీ స్వామి జ్ఞానానంద బోధన పద్ధతులను, ఆయన సైన్స్ ను విశదీకరించే స్థాయిని గుర్తుకు తెచ్చుకుంటారు. ఇంతటి గొప్ప మహనీయుడి పేరును రాజమహేంద్రవరం రీజనల్ సైన్స్ సెంటరుకు నిర్ణయిస్తే సముచితంగా ఉంటుందని, ఆయన సేవలను నేటి తరానికి గుర్తుకు తీసుకొచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం పేరును ప్రతిపాదించింది. దీనిపై కేంద్ర సాంస్కృతిక శాఖ నుంచి ఆమోదం రాగానే సెంటరుకు పేరును ఖరారు చేస్తారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 01 మార్చి 2025




## దువ్వాడ వ్యాఖ్యలను ఖండించిన తంబళ్ళపల్లి రమాదేవి



శతఘ్ని న్యూస్: ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం, ప్రతిపక్ష హోదాకే కాదు కనీసం ప్రజాప్రతినిధిగా కూడా అర్హత లేని దువ్వాడ శ్రీనివాస్ అనే వ్యక్తి పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండించిన నందిగామ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి. గవర్నర్ ప్రసంగం జరుగుతుంటే సభా గౌరవాన్ని తుంగలో తొక్కి ధర్నా చేపట్టిన మీరు ప్రతిపక్ష హోదా అడగటం చాలా హాస్యాస్పదంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 50 కోట్ల రూపాయలు తీసుకొని మౌనంగా ఉంటున్నారని అబద్ధపు అభియోగాలను చేస్తూ అసత్యాలు పలుకుతున్న దువ్వాడ శ్రీనివాస్ నాలుక చీరుస్తామని హెచ్చరించిన నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో మీరు అంధకార ఆంధ్ర ప్రదేశ్ గా చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్ది అభివృద్ధి పదంలో అడుగులు వేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి అడ్డుపడటానికే ప్రతిపక్ష హోదా ఆశిస్తూ స్వార్ధ రాజకీయాలు చేస్తున్న వైసిపి పార్టీ నాయకులకు చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. 18 మంది సభ్యులు లేని మీరు ప్రతిపక్ష హోదా కోరుకోవడం మీ అవివేకానికి ఇదొక నిదర్శనంగా భావిస్తున్నాము. గత ఐదు సంవత్సరాలుగా మీ పాలన చూసి ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకు పరిమితం చేశారు. ఇప్పటికీ మీరు బుద్ధి తెచ్చుకోకుండా ఇలాంటి మాటలు మాట్లాడితే భవిష్యత్తులో కేవలం ఒక్క సీటు మాత్రమే మీకు ఇచ్చి మరోసారి ప్రజాగ్రహం ఎలా ఉంటుందో చూపెడతారని రమాదేవి అన్నారు. గవర్నర్ ప్రసంగం జరుగుతుంటే ప్లకార్డులు పట్టుకొని నిండు సభలో సభా గౌరవాన్ని తుంగలో తొక్కి మీరు చేసిన చర్యను రాష్ట్రంలోని ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు. ఈ చర్యకు తగిన శాస్తి మీకు జరిగే తీరుతుందని రమాదేవి హెచ్చరించారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన చిలకం మధుసూదన్ రెడ్డి



శతఘ్ని న్యూస్: ధర్మవరం పట్టణంలోని పోతుకుంట రోడ్డు నందు ఎల్.జి షోరూం పక్కన జనసేన పార్టీ నాయకులు సరితాళ దస్తగిరి నూతనంగా ఏర్పాటు చేసుకున్నటువంటి గూగూడు కుల్లాయి స్వామి మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్లాంటును ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఈ ప్లాంట్ ఉపయోగపడాలని ప్రజారోగ్యం దృష్టిలో ఉంచుకుని అధునాతన సాంకేతికతతో నీటి శుద్ధి ప్రక్రియ చేపట్టాలని సూచించారు.

## పలాస నగర వనాన్ని సందర్శించిన పిసిని చంద్రమోహన్



శతఘ్ని న్యూస్: పలాస నియోజకవర్గం, ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా, పలాస నగరానికి కూతవేటు దూరంలో నేషనల్ హైవే రోడ్డు ప్రక్కన ఉన్న రిజర్వు ఫారెస్ట్ తోటల్లో పలాస నగర వనాన్ని ప్రజలకు అందిస్తున్న నేపథ్యంలో పలాస నగర వనాన్ని సందర్శించి పనులను జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్ పరిసీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో శ్రీకాకుళం జిల్లా చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక కోటి ఇరవై లక్షల వ్యయంతో పలాస నగర వనాన్ని ప్రజలకు అందించినటువంటి ఘనత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లది అన్నారు. ఇలాంటి అద్భుతమైన మంచి నగర వనాన్ని ఏర్పాటు చెయ్యటంలో కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష, పలాస నియోజకవర్గ జనసేన సమన్వయకర్త డాక్టర్ దుర్గారావు, స్థానిక బిజెపి నాయకులను ప్రజలు అభినందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి జనార్దన్ రెడ్డి, నందిగామ మండల అధ్యక్షులు చిరంజీవి, జనసేన ఉమ్మడి శ్రీకాకుళం నాయకులు మీసాల రవికుమార్, గుమ్మడి శాంతారావు, పలాస నియోజకవర్గ ముఖ్య నాయకులు కృష్ణారావు, దువ్వాడ వంశీకృష్ణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమీలా ఓరుగంటికి ఘన సన్మానం



శతఘ్ని న్యూస్: మర్రిపాడు మండలం, పడమటి నాయుడుపల్లిలో వెలసి ఉన్న శ్రీ మల్లెంకొండ స్వామి ఉత్సవాలు సందర్భంగా ఆలయ నిర్వాహకులు జనార్ధన్ ఆహ్వానం మేరకు పాల్గొన్న జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు శ్రీమతి ప్రమీలా ఓరుగంటి. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు మండల అధ్యక్షురాలు ప్రమీలా ఓరుగంటి గారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు చిన్నా జనసేన మసూద్, ప్రకాష్ ప్రవీణ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కూటమి హామీలు అమలుకి మార్గ నిర్దేశనం చేసేలా బడ్జెట్: వాసగిరి మణికంఠ



శతఘ్ని న్యూస్: కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై గుంతకల్ నియోజవర్గం జనసేన పార్టీ సమన్వయబాధ్యుడు వాసగిరి మణికంఠ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉంది. అందుకు అనుగుణంగా కేటాయింపులు ఉన్నాయి. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసింది. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి సహకారంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టింది. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పంచాయతీరాజ్ శాఖకు పెద్ద ఎత్తున నిధులను, అన్నదాత సుఖీభవ, పేదలకు ఆరోగ్య బీమా, పించన్ల పెంపుదల, దీపం 2 పథకాలకు నిధుల కేటాయింపుతోపాటు మిగిలిన సూపర్ సిక్స్ పథకాల హామీలను తప్పకుండా నెరవేరుస్తామని బడ్జెట్ కేటాయింపుల ద్వారా నిరూకున్నామన్నారు. 'తల్లికి వందనం' పథకాన్ని ఈ ఏడాది మే నుంచి అమలు చేసేందుకు రూ.9,407 కోట్లను కేటాయించారు, అన్నదాతలకు భరోసానిచ్చేలా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపొందించిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రైతాంగానికి మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ శాఖల అధికారులకు ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జనవాణిలో వినతుల స్వీకరణ

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో శుక్రవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించారు. జనసేన పార్టీ నాయకులు, శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కొకాన రవికుమార్ వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ గేదెల చైతన్య, మచిలీపట్నం కార్పొరేట్ పినిశెట్టి నాగ చాయార్, శీలం వెంకటరత్నం జనసేన లీగల్ సేల్, తాడికొండ పిఓసి విజయ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు అమలాపురంలో బీజేపీ పదాధికారుల సమావేశం



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం ముమ్మిడివరం గేట్ రోడ్డులో సత్యనారాయణ విలాస్ లో శనివారం ఉదయం 9-30గంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ సంఘటన మంత్రి మధుకర్ జీ ముఖ్య అతిథిగా బీజేపీ పదాధికారుల సమావేశం నిర్వహించనున్నారు. ఆపేక్షితులు, జిల్లా బీజేపీ పదాధికారులు, రాష్ట్ర బాధ్యతలు కలిగిన వారు, మండల అధ్యక్షులు తప్పక హాజరు కావాలని బీజేపి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ తెలిపారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 01 మార్చి 2025




## మంగళగిరిలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



శతఘ్ని న్యూస్: మంగళగిరి ఈద్గా షాదీ మహల్ లో అమరావతి టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం టైలర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు అసోసియేషన్ అధ్యక్షులు షేక్ నాగుల మీరా అధ్యక్షత వహించారు. వారి ఆహ్వానం మేరకు ఈ వేడుకలకు ఏ.పి. ఎం.ఎస్.ఐ.డి.సి చైర్మన్ మరియు జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మరియు ఎన్.డి.ఏ కూటమి నాయకులు హాజరయ్యారు.

సభలో మహిళా టైలర్, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ చిత్రాన్ని వస్త్రంపై ఎంబ్రాయిడింగ్ చేసిన చిత్రాన్ని ఆవిష్కరించారు. తొలుత కుట్టు మిషన్ ప్రదాత విలియమ్స్ హోవే చిత్రపటానికి అసోసియేషన్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... గతంలో టైలర్ వృత్తిలో పురుషులు మాత్రమే ఉండేవారని, ప్రస్తుతం మహిళలు కూడా ఎక్కువగా ఉన్నారని కూటమి ప్రభుత్వం అందరి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. టైలర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలల అధికారంలో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కల్లుగా చేసుకొని పరిపాలన చేస్తుందన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్, పింఛన్ పెంపుదల, ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు, రోడ్లు పునర్నిర్మాణం తోపాటు అమరావతి, పోలవరం పనుల్లో ముందుకు వెళుతుందన్నారు. ప్రభుత్వం బడ్జెట్లో జూన్ నుంచి తల్లికి వందనం అమలుపరుస్తామని చెప్పారన్నారు. టైలర్స్ అభివృద్ధికి ప్రతి నియోజకవర్గంలో మూడు వేలకు తగ్గకుండా కుట్టు మిషన్లు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. టైలర్స్ కు కార్పొరేషన్, 50 సంవత్సరాలు నిండిన టైలర్స్ కు పింఛన్లు వంటి కోరికలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధుసూదన్ రావు, జనసేన నాయకులు చిట్టెం అవినాష్, మాజీ మంగళగిరి మున్సిపల్ చైర్మన్ మరియు జనసేన నాయకులు గంజి చిరంజీవి, టీడీపీ గుంటూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు కంచర్ల కాశయ్య, సిపిఎం నాయకులు పిల్లలుమర్రి బాలకృష్ణ, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు, కోశాధికారి చాదరాసుపల్లి భాస్కర్, నాయకులు నల్లమోలు సుబ్రహ్మణ్యం, తిరువీధుల భావన్నారాయణ, షేక్ రజాక్, బాపనపల్లి అంజయ్య, మర్రి శివ బ్రహ్మం, పఠాన్ నాగూర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న చిల్లపల్లి

శతఘ్ని న్యూస్: భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ అద్భుతమైన పరిశోధన రామన్ ఎఫెక్ట్ కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న భారతదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అందులో భాగంగా మంగళగిరి పట్టణంలోని టిప్పర్ల బజార్ నందు గల నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు సైన్స్ ఫెయిర్ ఈవెంట్ ను నిర్వహించడం జరిగింది. ఈ సైన్స్ ఫెయిర్ ఈవెంట్ కు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఫలితాలు పొందాలంటే ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వారిలో ఉన్న సృజనాత్మకను వెలుగు తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలుపుతూ విద్యార్థుల్లో ఉన్న ఆలోచనలనూ ఆచరణలో పెడుతూ ఏకాగ్రతతో, గొప్ప సృజనాత్మకతను పెంపొందించేలా చేస్తాయని తెలిపారు. మీ యొక్క ఆసక్తి రంగాలలో రాణిస్తూ మీ తోటి మిత్రులకు, సమాజానికి ఉపయోగపడేలా ఆవిష్కరణలు చేస్తూ, చదువులో కూడా ఉత్తీర్ణులుగా అవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధుసూదనరావు, జనసేన యువజన నాయకులు చిట్టెం అవినాష్, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, స్కూల్ అధ్యాపకులు, సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి: సామినేని ఉదయభాను

శతఘ్ని న్యూస్: జగ్గయ్యపేట మండలం, జయంతిపురం రాంకో సిమెంట్స్ కంపెనీ వారి ఈస్ట్ బ్యాండ్ మైన్స్ విస్తరణకు సంబంధించిన పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను మరియు జనసేన యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయభాను మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా నడపబడుతున్న రాంకో సిమెంట్స్ కంపెనీ జగ్గయ్యపేట మండల పరిధిలోని పట్టణ, గ్రామాలకు ఉపాధి మరియు ఇతర సేవ కార్యక్రమాల్లో ముందు వరసలో నిలుస్తుంది. అలాగే ఈరోజు ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్న లైమ్ స్టోన్ గనులకు సంబంధించి పర్యావరణంకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా లక్ష మొక్కలను పరిసర ప్రాంతాలలో నాటాలని కోరారు. తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలో జరిగిన పబ్లిక్ హియరింగ్ లో రాంకో సిమెంట్స్ యాజమాన్యాన్ని స్థానిక యువతకు ఉపాధి నైపుణ్యం కొరకు సిమెంట్ టెక్నాలజీకి సంబంధించిన ఒక ఇంజనీరింగ్ కాలేజీ నిర్మాణం చేయవలసినదిగా కొరడమైనది. కానీ ఇంతవరకు ఎలాంటి కార్యరూపం దాల్చలేదని తెలిపారు. ఈ ప్రాంతం వారి శ్రేయస్సు కొరకు కంపెనీ యాజమాన్యం వారు ఒక ఇంజనీరింగ్ కళాశాల, ఒక అందమైన ఆహ్లాదకరమైన పార్కు మరియు లక్ష మొక్కలను చుట్టుప్రక్కల ప్రాంతాలలో పెంచాలని కోరారు.




## రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి దోహదం చేసే బడ్జెట్



★విద్య, వైద్యం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత
★ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత
★జనసేననేత వబ్బిన సన్యాసి నాయుడు

శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రాధాన్యత రంగాలకు పెద్దపీట వేస్తూ అభివృద్ధి పథంలో పయనించేందుకు కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ దోహదపడుతుందనీ సన్యాసి నాయుడు తెలిపారు. జాతీయ గ్రామీణ జీవనోపాదుల పథకం( యన్ ఆర్ యల్ యం) స్కీంకు 790 కోట్లు కేటాయించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పెట్టుబడి, అభివృద్ధికి దోహధము చేస్తుందన్నారు. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం(పి పి పి)తో కొత్త అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రోత్సాహంగా ప్రాజెక్టు వ్యయంలో 20 శాతం వరకు వయాబులిటీ గ్యాప్ ఫండింగ్ కోసం రూ. 2000 కోట్ల కార్పస్ ఫండ్ ను ప్రతిపాదించడం శుభ సూచకమని తెలియజేశారు. ఇదేవిధంగా రాష్ట్ర బడ్జెట్ లో సూక్ష్మ, చిన్న, పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన నిధులు ఇచ్చారని తెలిపారు. తెలుగు భాషాభివృద్ధి కోసం పది కోట్ల రూపాయలు కేటాయించడం ద్వారా తెలుగు భాష, సాంస్కృతిక అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. నైపుణ్య అభివృద్ధి, నైపుణ్య శిక్షణకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు "ఆదరణ" పథకాన్ని పునరుద్దరించటం ద్వారా వివిధ వృత్తుల జీవనోపాది మెరుగవుతుందన్నారు.గిరిజన ప్రాంతాలు, ఐటిడిఏల అభివృద్ధికి అత్యధికంగా నిధులు ఇవ్వడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో మౌలిక వస్తువుల కల్పనకు పెద్దపీట వేశారన్నారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖకు రూ. 1028 కోట్ల నిధులు ఇవ్వడం ద్వారా పెద్ద ఎత్తున రాష్ట్రంలో నైపుణ్యాన్ని అభివృద్ధిని పెంపొందించి ఉద్యోగ ఉపాధి కల్పనకు బడ్జెట్లో పెద్దపీట వేశారన్నారు. ప్రధానంగా నీటిపారుదల, వ్యవసాయం, ప్రాథమిక, ఉన్నత విద్యారంగానికి అత్యధికంగా నిధులు కేటాయించారని తెలిపారు. "తల్లికి వందనం 15 వేలు పథకాన్ని మే లో ప్రారంభించడం ద్వారా చదువుకుంటున్న పిల్లలకు విద్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. వైద్య రంగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం, రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టడం ద్వారా, సామాన్య పేదల ఆరోగ్యం పట్ల కూటమిప్రభుత్వానికి ఉన్న శ్రద్దకు నిదర్శనమన్నారు. అమరావతి, పోలవరం నిర్మాణానికి అధిక నిధులు కేటాయించడం వల్ల రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని సన్యాసి నాయుడు తెలిపారు. బడ్జెట్ లో ప్రధానంగా స్వయం సహాయ సంఘాలకు కేటాయింపులు పెంచడం ద్వారా మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వము చిత్త శుద్ధికి నిదర్శనమని జనసేన నేత వబ్బిన సన్యాసి నాయుడు పేర్కొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 01 మార్చి 2025


# పీజీ కోర్సుల్లో ప్రవేశం కోసం విద్యార్థులకు అవగాహన సదస్సు..!




శతఘ్ని న్యూస్: డిగ్రీ పూర్తి చేసుకున్న తరువాత ఏయే కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలో అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్సిటీ డి.ఓ.ఏ విభాగం ఆద్వర్యంలో శుక్రవారం ఒంగోలులోని శ్రీహర్షిణి డిగ్రీ కళాశాలలో "స్టూడెంట్ కెరీర్ గైడెన్స్ ఆన్ పీజీ కోర్సెస్ ఎన్ ఏ.కే.యూ" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ డి.ఓ.ఏ. విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ జి.సోమ శేఖర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సోమశేఖర మాట్లాడుతూ 2025 – 26 విద్యాసంవత్సరం నందు పీజీ కోర్సుల్లో ప్రవేశానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని సెట్ లకు నోటిఫికేషన్ జారీ చేసిందని చెప్పారు. ప్రస్తుతం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు ప్రస్తుతం అందుబాటులో ఉన్న 13 కోర్సులకు సంబంధించి ప్రవేశాల కోసం పలు అంశాలపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు మాట్లాడుతూ ఏ.పి.పీజీ సెట్ ఎంట్రన్స్ పరీక్ష లను 9-6-3025 నుంచి 13-6-2025 వరకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం లో ప్రవేశాల కోసం 25-06-2025 న ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏ.కే.యూ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగం డైరెక్టర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు పి.జి.ప్రవేశాలతో పాటుగా రీసెర్చ్ కు సంబంధించి వివిధ బోధనా అంశాలలో పిహెచ్.డి అడ్మిషన్లు కూడా నిర్వహిస్తున్నామని, 2025-26 విద్యా సంవత్సరంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు పిహెచ్.డి ప్రవేశం కోసం పీజీ పూర్తి చేసుకున్న విద్యార్థులలో ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మే,2వ తేదీ నుంచి మే,5వ తేదీ వరకు నిర్వహించే ఏ.పి.ఆర్.సెట్ కు దరఖాస్తు చేసుకొని అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించవలసి ఉంటుందని తెలిపారు. ఏ.కే.యూ కామర్స్ అండ్ బిజినెస్.అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి డాక్టర్ బి పద్మజ మాట్లాడుతూ ఎం.బి.ఏ ప్రవేశం కోసం మే, 7వ తేదీన రాష్ట్ర స్థాయిలో ఉమ్మడిగా నిర్వహించే ఏ.పి.ఐసెట్ పరీక్ష నందు ఉత్తీర్ణత సాధించ వలసి ఉంటుందని ఆమె తెలిపారు. పూర్తి వివరాల కోసం ప్రొఫెసర్ జి.సోమశేఖర్, డి.ఓ.ఏ, ఏకేయూ వారిని సెల్ నెంబర్లు 63043434448, 8978496178 లలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.కే.యూ ఆక్వా కల్చర్ విభాగం సహాయ ఆచార్యుడు డాక్టర్ బి.సురేష్, శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాల డీన్ ఆంజనేయులు, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి, ఏ.కే.యూ డి.ఓ.ఏ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ బడ్జెట్ భేష్: గురాన అయ్యలు



శతఘ్నిన్యూస్:విజయనగరం,శాసనసభలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మూడు లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ సంతృప్తికరంగా ఉందని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజామోదయోగ్యమైనదని ప్రశంసించారు. గత వైసీపీ ప్రభుత్వ బడ్జెట్ కొందరికి మాత్రమే లాభదాయకమైనదిగా ఉండేదన్నారు. వ్యవసాయరంగానికి పెద్దపీట వేశారన్నారు. సంక్షేమం, అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యం ఇచ్చేరన్నారు. ప్రధానంగా అధికారంలోకొచ్చేందుకు దోహదపడ్డ సూపర్ సిక్స్ పథకాలకు ఈ బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం అభినందనీయమన్నారు. కరువు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేలా ఏపీ బడ్జెట్ కేటాయింపులు చేసేరన్నారు. ఆర్థిక లోటు ఉన్నా కూడా సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పోలవరం, అమరావతికి భారీ కేటాయింపులు చేయడం హర్షణీయమన్నారు.

## బడ్జెట్ అభినందనీయం: డా.రవి కుమార్ మిడతాన



శతఘ్ని న్యూస్: గజపతినగరం, కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు లక్షల కోట్లతో బడ్జెట్ సంతృప్తికరంగా ఉందని జనసేన జిల్లా సీనియర్ నాయకులు & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కొప్పుల వెలమ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డా.రవి కుమార్ మిడతాన ప్రశంసించారు. గత వైసీపీ ప్రభుత్వ బడ్జెట్ కొందరికి మాత్రమే లాభదాయకమైనదిగా ఉండేదన్నారు. వ్యవసాయరంగానికి పెద్దపీట వేశారన్నారు. సంక్షేమం, అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ప్రధానంగా అధికారంలోకొచ్చేందుకు దోహదపడ్డ సూపర్ సిక్స్ పథకాలకు ఈ బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం అభినందనీయమన్నారు, అలాగే బీసీ వెల్ఫేర్ కు పెద్ద పీట వేశారు, కరువు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేలా ఏపీ బడ్జెట్ కేటాయింపులు చేసారన్నారు. ఆర్థిక లోటు ఉన్నా కూడా సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పోలవరం, అమరావతికి భారీ కేటాయింపులు చేయడం హర్షణీయమన్నారు.

## మడకశిరలో ఘనంగా జనసేన కార్యాలయం ప్రారంభం



శతఘ్ని న్యూస్: మడకశిర, పెనుగొండ రోడ్డులో శుక్రవారం చిరంజీవి యువత నియోజకవర్గ నాయకులు వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి జనసేన కార్యాలయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యాలయ ప్రారంభోత్సవంలో 5 మండలాల నాయకులు పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రంగస్వామి, మంజు, నాగరాజు, సురేంద్ర, మహేష్,, జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణయే ప్రస్తుత ప్రభుత్వాల ప్రధాన లక్ష్యం..!

ఎన్.ఎస్.ఎస్.ఆర్డీ విభాగం పర్యవేక్షకులు సంజయ్ కుమార్

ఏ.కే.యూ ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం

శతఘ్ని న్యూస్: ఒంగోలు, ప్రజల సుఖ సంతోషాలను దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణయే ప్రధాన ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని, ఇందు కోసం యువతీ యువకుల శక్తి వంచన లేకుండా పని చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా యువజన సర్వీసులు – క్రీడా విభాగం మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలు నగరంలోని పలు ప్రాంతాలలో పారిశుధ్య పనుల నిర్వహణపై జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మొక్కల పెంపకాన్ని, పారిశుధ్య పనుల నిర్వహణను ప్రధాన లక్ష్యంగా చేసుకుని ముందుకు వెళ్లాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను మనం నాటినట్లయితే అవి మన ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన ప్రాణ వాయువును అందించడమే కాకుండా మానవాళి మనుగడకు ఎంతగానో ఉపయోగ పడతాయని ఆయన అన్నారు. అంతే కాకుండా పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు ప్రధాన భూమిక పోషిస్తాయని,అదే సమయంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రధాన రహదారుల ప్రక్కన ఉన్న పరిసరాలు సైతం పరిశుభ్రంగా ఉండేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ చిన్నా, పెద్దా అనే తారతమ్యం లేకుండా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక బృహత్తర కార్యక్రమం లాగా చేపట్టి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజలు ఆరోగ్యవంతంగా జీవించేందుకు అవకాశం కలుగుతుందని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్. ఆర్డీ విభాగం ప్రతినిధి సంజయ్ కుమార్ అన్నారు. యువకులైన విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు సమన్వయంతో పారిశుధ్య పనుల నిర్వహణ కార్యక్రమాలను చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఏ.కే.యూ ఎన్.ఎస్.ఎస్.విభాగం ఆధ్వర్యంలో ఒంగోలు ఆర్.టి.సి. డిపో, మార్కెట్ ప్రాంతాలలో ఎస్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొని 120 కిలోలకు పైగా చెత్తా చెదారాన్ని, ప్లాస్టిక్ వస్తువులను,ఇతర వ్యర్థ పదార్థాలను సేకరించి ఇతర ప్రాంతాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. విభాగం హైదరాబాదు కేంద్ర కార్యాలయం పర్యవేక్షకులు ఎన్. శ్యేదా నాయక్ ఒంగోలు నగరంలోని పలు కళాశాలలకు చెందిన ఎస్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్లు టి. రాజేంద్ర బాబు, కే.రవి తేజ, పి.నీలిమ, కే.రాజ్ కుమార్ లతో బాటు వందలాది మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 01 మార్చి 2025





